# భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలపై సంప్రదింపులు మరియు సమన్వయం కోసం కార్యాచరణ యంత్రాంగం యొక్క 30వ సమావేశం

జూలై 31, 2024

వర్కింగ్ మెకానిజం ఫర్ కన్సల్టేషన్ అండ్  కోఆర్డినేషన్ ఆన్ ఇండియా-చైనా బోర్డర్ అఫైర్స్ (WMCC) 30వ సమావేశం 2024, జూలై 31 న న్యూఢిల్లీలో జరిగింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ నుండి జాయింట్ సెక్రటరీ (తూర్పు ఆసియా) శ్రీ గౌరంగాలాల్ దాస్ భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. చైనీస్ ప్రతినిధి బృందానికి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ యొక్క సరిహద్దు మరియు  ఓషియానిక్ సఖ డైరెక్టర్ జనరల్ మిస్టర్ హాంగ్ లియాంగ్ నాయకత్వం వహించారు.

2. ఇద్దరు విదేశాంగ మంత్రుల మధ్య ఇటీవలి అస్తానా మరియు వియంటైన్‌లలో జరిగిన సమావేశాలలోని చర్చల తర్వాత, ప్రధాన సమస్యలకు ముందస్తు పరిష్కారాన్ని కనుగొనే ఉద్దేశ్యంతో, ఇరు పక్షాలు వాస్తవ నియంత్రణ రేఖ (LAC) వెంబడి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించాయి. శాంతి మరియు ప్రశాంతత పునరుద్ధరణ, మరియు LAC పట్ల గౌరవం ద్వైపాక్షిక సంబంధాలలో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి అవసరమైన మూలాలు. రెండు ప్రభుత్వాల మధ్య కుదిరిన సంబంధిత ద్వైపాక్షిక ఒప్పందాలు, నియమావళులు మరియు అవగాహనలకు అనుగుణంగా సరిహద్దు ప్రాంతాలలో ఉమ్మడిగా శాంతి మరియు ప్రశాంతతను కొనసాగించాల్సిన అవసరాన్ని వారు అంగీకరించారు.

3. సమావేశంలో చర్చలు లోతుగా, నిర్మాణాత్మకంగా, ముందుకు సాగాయి. స్థాపించబడిన దౌత్య మరియు సైనిక మార్గాల ద్వారా వేగాన్ని కొనసాగించడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి.

4. చైనా ప్రతినిధి బృందం నాయకుడు విదేశాంగ కార్యదర్శిని కూడా కలిశారు.

**న్యూఢిల్లీ**

**జూలై 31, 2024**